ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

- 3 గంటల కరెంటు మాకొద్దంటున్న కర్షక లోకం
- పాత పటేల్, పట్వారీ వ్యవస్థతో ఇండ్లల్లో చిచ్చు
- రెండు పంటలకు సాగు నీరిస్తున్న సీఎం కేసీఆర్
- భూముల విలువ పెంచిన ధరణి పోర్టల్
- బీఆర్ఎస్‌కే మా మద్దతు అంటున్న కర్షకులు

చేతికి చిక్కితే శల్యమే..

కాంగ్రెసోళ్ల కక్షపూరిత మాటలతో దిగులు

ఖమ్మం, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : పదేళ్లకు ముందు పల్లెల్లో రైతులు తమ భూములోల్లో పంట పండించేందుకు పడరాని పాట్లు పడ్డారు. వేళాపాళా లేని కరెంటు కోతలతో పొలాలు, చేల వద్దే జాగారాలు చేసి నరకయాతన అనుభవించారు. లో ఓల్టేజీ సమస్య, చెరువులు, బావుల్లో నీరు లేక.. సాగునీరు సరిగా అందక పంటలు ఎండిపోవడంతో దిక్కుతోచని స్థితిలో పంట భూములను వదిలి వలసబాట పట్టారు. కొందరు ఉన్న భూములను అమ్ముకొని కూలీలుగా మారగా.. మరికొందరు పంటపై చేసిన అప్పులు తీర్చ లేక ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలూ ఉన్నాయి. ఆనాడు పటేల్, పట్వారీ వ్యవస్థతో రైతుల భూములకు రక్షణ లేకపోవడం.. ఎంతలా తీసుకొని ఒకరి భూములు మరొకరి పేరుపై రాయడంతో అవస్థలు పడ్డారు. తరహా కుటుంబ సభ్యులతోపాటు గెట్ట తగాదాలు జరగడం.. వీటిని పరిష్కరించేందుకు పెద్దమనుషులు, మధ్యవర్తులు రంగంలోకి దిగి అందిన కాడికి దండుకోవడం నిత్య కృత్యమయ్యేది. ఇదంతా ఉమ్మడి పాలనలో ఊళ్లల్లో నిత్యం జరిగిన తంతు. ఇలాంటి గోస రైతులు ఇకపొద్దునే ఉద్దేశంతో రైతు కుటుంబం నుంచి వచ్చిన ఉద్యమ నేత, సీఎం కేసీఆర్.. కర్షకుల బాగుకోసం నిరంతర విద్యుత్‌ను అందుబాటులోకి తెచ్చారు. 24 గంటలపాటు ఉచిత విద్యుత్‌ను అందిస్తూ రైతులు రెండు పంటలు పండించుకునేలా చేశారు. ఎవరి ప్రమేయం లేకుండా రైతుల భూముల రిజిస్ట్రేషన్, పట్టా దారు పాస్ పుస్తకాలు అందించేందుకు ధరణి పోర్టల్‌ను తెచ్చారు. మార్కెట్‌లో భూమి విలువ పెరిగేలా చేశారు. దీనిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు మేమొస్తే.. 3 గంటల విద్యుత్, 10హెచ్‌పీ మోటర్లకే పంటలు పండించుకోవస్తని రైతులను నిండా ముంచే మాటలు మాట్లాడుతున్నారు. ధరణి పోర్టల్ స్థానే పటేల్, పట్వారీ వ్యవస్థ అంటూ అర్థం లేని వ్యాఖ్యలు చేయడంపై కర్షకులు మండిపడుతున్నారు. కాంగ్రెసోళ్లకు ఓటుతోనే బుద్ధి చెబుతామని, తమకు అండగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీనే మరోసారి ఆదరిస్తామని ఉమ్మడి జిల్లా రైతులు, చిరు వ్యాపారులు, ప్రజలు మద్దతు పలుకుతున్నారు.

ధరణి పోతే అధోగతే

కేసీఆర్ ప్రవేశపెట్టిన ధరణిపోర్టల్‌తో రెవెన్యూ రికార్డులన్నీ సక్రమంగా ఉన్నాయి. గత ప్రభుత్వాల హయాంలో రెవెన్యూ పాలన విధానం రైతుల పాలిట శాపంగా ఉండేది. ధరణి పోర్టల్‌తో రైతులకు చాలా వరకు మేలు జరిగింది. గతంలో ఉన్న తప్పులను సరిదిద్దేందుకు, రైతుల భూములను రక్షించేందుకు ధరణి అండగా నిలిచింది. చిన్నచిన్న సాకులు చూపుతూ కాంగ్రెస్ పార్టీ మళ్లీ 50 ఏళ్ల క్రితం నాటి పటేల్ పట్వారీ వ్యవస్థను తీసుకొస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమే అవుతుంది.

– కొత్తపల్లి దయాకర్, బిద్దుపూడి, కొణిజర్ల మండలం

కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కష్టాలు కొనితెచ్చుకున్నట్లే

కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటేస్తే తిరిగి పాతరోజులు వస్తాయి. కరెంటు కష్టాలు కొని తెచ్చుకున్నట్లవుతుంది. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక 24 గంటల ఉచిత కరెంటితో రైతులు సంతోషంగా వ్యవసాయం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ఆ కష్టాలు మళ్లీ కొనితెచ్చుకోవద్దు. రైతులను మోసం చేయడమే వారి లక్ష్యం. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చి ధాన్యం దిగుబడి పెంచింది తెలంగాణ సర్కారే. మళ్లీ కేసీఆరే రావాలి.

– సీహెచ్ సంబిప్, రైతు, కల్లూరు

భూమాత వస్తే సమస్యలే

తెలంగాణ సర్కారు అవలంబిస్తున్న ధరణిపోర్టల్ ద్వారా భూ క్రయ, విక్రయాలు సజావుగా సాగుతున్నాయి. ఎటువంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. కొనుగోలు అయిన వెంటనే పేరు నమోదు చేయించుకునే అవకాశం ఉంది. భూమాత పోర్టల్ ద్వారా రకరకాల కాలమ్స్ పెడతామనడంతో రైతాంగానికి చిక్కులు తప్పవు. గతంలో మాదిరిగానే భూ రికార్డులకు భద్రత లేకుండా మళ్లీ రెవెన్యూ కార్యాలయ చుట్టూ తిరగాల్సిన పరిస్థితి తలెత్తుతుంది.

– బానోతు రవిచందర్, లక్ష్మీపురం, కొణిజర్ల మండలం

మూడు గంటల కరెంటుతో ఒక్క గుంట కూడా తడవదు..



కాంగ్రెస్ నాయకులు చెప్పినట్లుగా మూడు గంటల కరెంటు ఇస్తే ఒక్క గుంట కూడా తడవదు. రెండెకరాల భూమి ఉంటే ఓ ఎకరాన్ని ఎండగట్టుకోవడమే. గత పాలనలో ఒక్కరోజు కూడా కరెంటు సరిగా ఇవ్వలేదు. రాత్రివేళల్లో బోరుబావులు పాడై కాపలా ఉండాల్సి వచ్చేది. కేసీఆర్ వచ్చాక 24 గంటల ఉచిత విద్యుత్‌తో సంతోషంగా వ్యవసాయం చేసుకుంటున్నారు. మళ్లీ పాతరోజులొద్దు. కేసీఆరే రావాలి.

–కే రజనీకాంత్, రైతు, కల్లూరు

రైతులను ఆగం చేసే కుట్ర



సీఎం కేసీఆర్ చొరవతో రైతాంగానికి ఇప్పుడు పుష్కలంగా నీరందుతున్నది. ధరణి మూలంగా భూ తగాదాలు పూర్తిగా తగ్గిపోయాయి. ఎప్పుడు స్టార్టర్ నొక్కితే అప్పుడు మోటరు నీళ్ల వచ్చే పరిస్థితి నెలకొన్నది. నిరంతర విద్యుత్ సౌకర్యంతో రైతాంగానికి వీలు పడినప్పుడు మోటర్లు ఆన్ చేసి పంటలను తడుపుకున్నారు. నాణ్యమైన విద్యుత్‌తో ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లు సైతం సజావుగా పనిచేస్తున్నాయి. ఈ పద్ధతిని తీసివేసి మూడు గంటలు కరెంట్ ప్రతిపాదించడం అవివేకం. కాంగ్రెసోళ్ల 10 హెచ్‌పీ మోటర్ల అందరూ ఏర్పాటు చేస్తే ఒక్కసారిగా ఆన్ చేస్తే ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లు పాడవుతాయి. రైతులను అవసరాలకు తగిన రీతిలో బీఆర్ఎస్ పాలన సాగుతుంటే కాంగ్రెస్ కిరికిరి పెట్టాలని చూస్తున్నది. వారి మాటలు ఏ ఒక్కరు విశ్వసించరు.

– నల్లపాటి నరసింహారావు, లక్ష్మీపురం, కొణిజర్ల మండలం

రికార్డులు తారుమారవుతాయి



తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌ను రద్దుచేస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించడం వల్ల రికార్డులు తారుమారవుతాయి. తెలంగాణ ప్రభుత్వం ధరణి ద్వారా రికార్డులన్నింటినీ పట్టాగా చేసి ఆన్‌లైన్‌లో భద్రపరిచి పాస్‌పుస్తకాలు ఇచ్చింది. మళ్లీ ధరణి ఎత్తివేస్తే పైరవీకారులు, దళారుల చుట్టూ తిరిగి కార్యాలయాల వద్ద పడిగాపులు పడాల్సి వస్తుంది. ధరణితో క్రయ, విక్రయాలన్నీ ఆన్‌లైన్‌లో నిముషాల వ్యవధిలో జరుగుతున్నాయి. ధరణి రద్దుచేసి భూమాత పోర్టల్ తీసుకువస్తామని కాంగ్రెస్ చెప్పడం విడ్డూరంగా ఉంది. ధరణి ఇలాగే కొనసాగాలి.

–ఎండోజు రాజేశ్, రైతు, కల్లూరు

కాంగ్రెసోళ్లు వస్తే కరెంట్ ఉండదు..

కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వస్తే మళ్లీ చీకటి రోజులు తప్పవు. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల విద్యుత్‌తో వ్యవసాయం పండుగలా మారింది. నిరంతర విద్యుత్ సరఫరాతో అవసరానికి అనుగుణంగా రెండు పంటలు పుష్కలంగా పండిస్తున్నాం. కాంగ్రెస్ వస్తే మళ్లీ పాత రోజులు తప్పవు. ప్రస్తుతం కొనసాగుతున్న విద్యుత్ విధానమే కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాం.

– దొడ్డపునేని మల్లికార్జున్, మంగాపురం, కొణిజర్ల మండలం

రేవంత్‌రెడ్డికి రైతు కష్టాలు తెలియవు..

వ్యవసాయం చేయని వ్యక్తి రేవంత్‌రెడ్డికి రైతు కష్టాలు తెలియవు. మూడు గంటల కరెంటు అంటే మూడు మళ్ళు కూడా తడవని పరిస్థితి. 24 గంటలు కరెంటు ఇస్తున్న కేసీఆర్‌ను కాదని కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రైతులకు మళ్లీ కరెంటు కష్టాలు తప్పవు. రైతులు తప్పక అరిగోసకు గురికావాల్సిందే. కేసీఆర్‌ను గెలిపించి రైతు ప్రభుత్వాన్ని నిలబెట్టుకుందాం. బీఆర్ఎస్‌కే నా మద్దతు.

–మల్లెబోయిన సైదులు, రైతు

ధరణితో కష్టాలు తీరాయి

ధరణి పోర్టల్‌తో సాగు చేసుకునే రైతాంగానికి కొత్తపట్టాదారు పాస్‌పుస్తకాలు అందాయి. తద్వారా రైతుబంధు, ఇతర సంక్షేమ పథకాలు అందుకున్నాయి. ఎటువంటి పైరవీకారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా పాస్ పుస్తకాలు చేతికందగా నిరంతర విద్యుత్‌తో వ్యవసాయం కొనసాగుతుంది. మూడు గంటలు విద్యుత్‌తో పంటలు ఎండిపోతాయి. నిరంతర విద్యుత్ కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాం.

– సామినేని రామారావు, సింగారయపాలెం, కొణిజర్ల మండలం

ధరణి ముద్దు ...భూమాత వద్దు..

తెలంగాణ రాష్ట్రంలో ధరణి ముద్దు, కాంగ్రెస్ భూమాత వద్దు. ధరణి రద్దు చేస్తే మళ్లీ దళారుల ఆగడాలు మొదలవుతాయి. భూ రికార్డులు మార్చి భూ కబ్జాలకు గురికాక తప్పదు. రైతుల భూములకు రక్షణ ఏర్పరచింది కేసీఆర్ ప్రభుత్వం హయాంలోనే ధరణి పోర్టల్ ద్వారా. ధరణి రద్దు చేస్తామనడం అన్యాయం. రైతు సంక్షేమంతోనే కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి సీఎం చేయాలని రైతులను వేడుకుంటున్నా.

–చిలకా పుల్లయ్య, రైతు

ధరణితో రైతులు సంతోషంగా ఉన్నారు..

ధరణి పోర్టల్ ప్రారంభంతోనే రాష్ట్రంలో రైతులు సంతోషంగా ఉన్నారు. ధరణి పోర్టల్ ద్వారా రైతు సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బీమా, రైతుబంధు పథకాలు రైతులకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కేసీఆర్ సారథ్యంలో రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దే. రైతు బాంధవుడు కేసీఆర్‌ను గెలిపిద్దాం...

–తాళ్లూరి రాజేశ్, రైతు

దళారీ వ్యవస్థ లేని ధరణి...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణితో దళారీ, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఆన్‌లైన్‌లో భూ రిజిస్ట్రేషన్‌లు కొనసాగిస్తున్నాం.. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగి అనేక ఇబ్బందులకు గురయ్యాం.. రైతుల భూములను కూడా అగ్రవర్ణాలకు రికార్డులు సృష్టించారని, ధరణితో దళారి వ్యవస్థ పూర్తిగా రూపుమాపిన ఘనత కేసీఆర్‌దే అని అన్నారు.

–చాపలమడుగు ఆనందరావు

మూడు గంటల కరెంట్‌తో చాలా నష్టం

మూడు గంటలు కరెంట్ వస్తే చాలా నష్టమవుతుంది., మూడు గంటల్లో ఏ మూల తడవదు. గతంలో ఎప్పుడు కరెంట్ వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియక ఇబ్బందిపడ్డాం. తిరిగి ఆ కష్టం మాకొద్దు. 24 గంటలు కరెంట్ ఉంటేనే పంట పండించగలుగుతాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ కష్టాలు లేవు. 24 గంటల పాటు ఉచిత కరెంట్ ఇవ్వడంతో భూములు మంచిగా సాగు చేస్తున్నాం. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ వస్తే మూడు గంటల కరెంట్ ఇస్తామంటున్నారు. గతంలో ఎన్నో కష్టాలు అనుభవించాం. రైతుకు భరోసా ఇస్తూ 24 గంటలు ఇస్తున్న కేసీఆర్ ఉంటేనే మేమంతా బాగుంటాం.

– కోలేటి గోపయ్య, రైతు, తాళ్లపెంట

మూడు గంటలు కరెంట్ ఎవరి కోసం

తెలంగాణ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి సీఎం కేసీఆర్ 24 గంటల పాటు రైతులకు ఉచితంగా కరెంట్ ఇస్తున్నారు. కానీ కాంగ్రెసోళ్లు మూడు గంటలు కరెంట్ సరిపోతుందని అంటున్నారు. మూడు గంటలతో ఎంత పొలం పాడ్తో వాళ్లే చెప్పాలి. మూడు గంటల కరెంట్‌తో వ్యవసాయం బంధు చేసుకోవాలి. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన కరెంట్‌తో ఎన్నో తిప్పలు పడ్డా. కరెంట్ కోసం మోటర్ దగ్గర పడుకొని రాత్రి, పగలు కాపలా కాస్తూ నీరు పెట్టుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఈ తొమ్మిదేళ్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటలు పండిస్తున్నాం. రైతులందరూ సంతోషంగా ఉన్నారు. రైతుల కష్టాలు తీర్చే కేసీఆర్ ప్రభుత్వానికే మద్దతిస్తాం.

– పదం శ్రీను, రైతు, పరికగుంట

ధరణి రైతులకు ధైర్యం

తెలంగాణ ప్రభుత్వం ధరణి తెచ్చిన తర్వాతే రైతుల్లో మరింత ధైర్యం వచ్చింది. అన్నిటికి పరిష్కారం దొరికింది. భూములకు భద్రత ఉంది. రిజిస్ట్రేషన్ కావాలంటే అప్పట్లో చాలా ఇబ్బందులను ఎదుర్కొనేవాళ్లం. నేటి తెలంగాణ ప్రభుత్వం ధరణితో భూ యజమాని తన వేలిముద్ర ద్వారా రిజిస్ట్రేషన్ పెట్టడం చాలా మంచిది. వెంటనే పట్టాదారు పాస్ పుస్తకం కూడా వస్తుంది. అదే కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దానిని తీసేసి నాటి పటేల్ పట్వారి వ్యవస్థ రాజ్యమేలుతుంది. ఒకరి పేరు మీద ఉన్న భూమి ఇంకొకరు పేరు మీదకి రైతుకు తెలియకుండానే మార్చుకునే వెసులుబాటు వస్తుంది. కావున ధరణి అనేది ఉండడం రైతులకు చాలా మంచిది. కేసీఆర్ సార్ ధరణి అనేది ఉండడం రైతులకు చాలా మంచిది.

–దాచాపురం రైతు, రాంబాబు

వ్యవసాయం పండుగలా ఉండాలంటే బీఆర్ఎస్ గెలవాలి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుతోనే నిరంతర రాయంగా విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిరంతరాయంగా కరెంటు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే. పది సంవత్సరాల క్రితం ఉన్న ప్రభుత్వాలు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించలేక చేతులెత్తాయి. పంటలకు నీరందక ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు.

–గరికపాడు రైతు, యాకోబు

ధరణి లేకపోతే దళారులు బాగుపడుతరు

ధరణి పోర్టల్ లేకపోతే దళారులు బాగుపడుతారు. దీని వల్ల ఎటువంటి పైరవీలు, ఖర్చులు లేకుండా చక చకా పనులు జరుగుతవి. గంటల వ్యవధిలోనే ఒకరి పేరుతో ఉన్న భూమిని మరొకరి పేరుపై రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కలిగింది. సీఎం కేసీఆర్ సార్ తీసుకువచ్చిన ధరణి ఆక్షలాది మంది రైతుల భూములకు భద్రతనిచ్చింది. రూపాయి ఖర్చు లేకుండా పట్టా దారు పాసుపుస్తకం ఇంటికే పంపుతుంది. కాంగ్రెస్ కాలంలో పట్టాలు కావాలంటే లంచాలకు అధికారులు, కార్యాలయాలు చుట్టూ తిరిగి లంచాలు ఇవ్వుకోవాల్సిన పరిస్థితులు ఉండేవి. ధరణి రాకతో దళారుల బెడద పోయింది. తహసీల్దార్ కార్యాలయాలలోనే రిజిస్ట్రేషన్లు అవుతున్నవి. లేక పోతే పట్టణాలకు వెళ్లి కార్యాలయాల ముందు పడిగాపులు కాయాల్సి ఉండేది. ఇవ్వన్నీ లేకుండా సులువుగా పని జరుగుతుంది. ఇంత మంచి సొలత్ కల్పించిన కేసీఆర్ సార్ మళ్లీ సీఎం కావాలి. నాకుటుంబం అంతా బీఆర్ఎస్ కారు గుర్తుకే ఓటు వేస్తాం.

–వల్లభనేని గురువయ్య, రైతు, విశ్వనాథపల్లి, కారేపల్లి మండలం

ఏడాదిలో మూడు నాలుగు సార్లు మోటర్లు కాలిపోయేది

కాంగ్రెస్ పాలనలో కరెంట్ సరిగా ఉండక పోయేది. వచ్చిన కొద్ది సేపు లో వోల్టేజి ఉండేది. దీంతో తేప తేపకు మోటర్లు కాలిపోతూ ఉండేవి. పగలంతా ఆసలు కరెంటే ఉండకపోయేది. రాత్రిళ్లు నీళ్లు కడదామంటే లోవోల్టేజి వల్ల మోటర్లు ఎత్తుకోకపోయేవి. మడులు పూర్తిగా తడవకపోవడంతో దిగుబడి తక్కువగా వచ్చేది. మోటర్లు కాలినప్పుడల్లా వేలకు వేలు ఖర్చుతో పాటు టయమంతా వృథా అయ్యేది. సీఎం కేసీఆర్ సార్ 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తుండడంతో పత్తి, వరి, మిరప, జొన్న తోటలు సాగు చేస్తున్నాను. రందీ లేకుండా వ్యవసాయం పనులు చక చకా సాగుతున్నాయి. ఎలక్షన్‌లు రాగానే కాంగ్రెస్ నాయకులు 24 గంటలు కరెంట్ తీసేసి 3 గంటలు ఇస్తామని భయపెడుతున్నారు. మళ్లీ పాత పద్ధతే పునారావృతం అవుతది కాబట్టి కేసీఆర్ సార్‌నే మళ్లీ సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నాటలు కారు గుర్తుకే వేస్తా.. మూడో సారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేందుకు ఓటర్లకు కలిసి కారు గుర్తుకు ఓటు వేసేందుకు కృషి చేస్తా....

–తాతా ఉపేందర్, రైతు, విశ్వనాథపల్లి, కారేపల్లి మండలం

కాంగ్రెస్ వస్తే రైతులకు కష్టాలే

అధికారంలోకి రావాలని ఆమలు కానీ హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుంది. కౌలురైతులు, భూ యజమానులకు రైతుబంధు ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు మాట మార్చారు. ఇద్దరిలో ఒకరికే రైతుబంధు ఇస్తామని చెప్పడం దారుణం. అధికారంలోకి రాక ముందే ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు. కాంగ్రెస్ వస్తే ప్రజలకు మళ్లీ పాతరోజులే వస్తాయి. కాంగ్రెస్‌ను ఈ ఎన్నికల్లో ఓడించాలి. నా ఓటు రైతున్నలకు మద్దతుగా ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వానికే.

– కోరం రాములు, బ్రహ్మళకుంట, పెనుబల్లి మండలం

కాంగ్రెసోళ్లకు పనికిమాలిన ప్రకటనలు చేస్తుండ్రు

వ్యవసాయానికి అందించే కరెంట్ సరఫరాపై కాంగ్రెసోళ్లు పనికిమాలిన ప్రకటనలు చేస్తుండ్రు. రైతులకు మూడు గంటల కరెంట్ సరిపోతది అంటుండ్రు. గతంలో వారు అధికారంలో ఉన్నప్పుడు నాలుగు గంటల కరెంట్ ఇస్తేనే పంటలన్నీ ఎండిపోయినయ్. గిప్పుడు మూడు గంటలే ఇస్తె మంటున్నారు ఎట్లా సరిపోతది. కాంగ్రెసోళ్లు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఒక్కో నాయకుడు ఒక్కో ప్రకటన చేస్తుండు. రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంట్ ఇస్తే సాలంటడు. ఉత్తమ్‌కుమార్ రైతుబంధు దుబారా అంటాడు. భట్టి విక్రమార్క ధరణి ఎత్తివేస్తాడంట. అందరూ రైతు కుటుంబానికి చెందిన నాయకులే.. ఎలా మాట్లాడ బుద్ధి ఆవుతుంది అర్థం కావటం లేదు. గిప్పుడే ఇట్లుంటే ముందు ముందు ఇంకెలా ఉండాలి. పోయి పోయి వారికి ఓటు వేస్తామా...వేస్తే ఆగం కాదు. కేసీఆర్ సార్ కారు గుర్తుకే ఓటయ్యాలి లేకుంటా రైతు బతుకులు మళ్లీ బజారున పడేస్తారు కాంగ్రెసోళ్లు. ఓటర్లంతా తస్మాత్ జాగ్రత్త కాంగ్రెసోళ్లకు కారు గుర్తుకు ఓటు వేసి తరిమికొట్టాలి.

–సూరపరెడ్డి రవీందర్‌రెడ్డి,రైతు,లింగంబంజర,కారేపల్లి మండలం

కాంగ్రెసోళ్ల మాటలు వింటే మునుపటి రోజులు వస్తాయ్

కాంగ్రెసోళ్లను నమ్మితే ఊళ్లు ఆగమాగమైతయ్. మునుపటి రోజులు మళ్లీ వస్తయ్. కరెంట్ కోతలు, సాగు నీటి కష్టాలు మొదలైతయ్. తెలంగాణ సర్కార్ తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. భూములు అమ్మిన, కొన్న వారికి ఎటువంటి ఇబ్బందులు ఉండవు. తొందరగా భూములు రిజిస్ట్రేషన్‌యయ్యేందుకు ధరణి పోర్టల్ అందరికీ అందుబాటు ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు సచ్చేది లేదు. వాళ్ల మాటలు విని మన ఓటును దుర్వినియోగం చేసుకోవద్దు. కారు గుర్తుకే ఓటేసి బీఆర్ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చుకోవాలి.

–వడ్డె రమేశ్, గ్రామరైతు కోఆర్డినేటర్, విశ్వనాథపల్లి, కారేపల్లి మండలం

కాంగ్రెస్ వద్దు.. మూడు గంటల కరెంటు వద్దు

కాంగ్రెస్ నాయకులు చెప్పినట్లుగా మూడు గంటల కరెంటు వద్దు...10హెచ్‌పీ మోటర్లు వద్దు. కేసీఆర్ రావాలి. 24 గంటల ఉచిత విద్యుత్ కావాలి. ముఖ్య మంత్రి కేసీఆర్ ఇస్తున్న 24 గంటల కరెంటుతో వ్యవసాయం సంతోషంగా చేసుకుంటున్నాం. వ్యవసాయంపై అవగాహన లేని కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలు నమ్ము. గత కాంగ్రెస్ పాలనలో రైతులు బోరు బావుల దగ్గర రాత్రివేళల్లో నిద్ర చేసి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు అనేకం. మళ్లీ ఆ పాలన వద్దు. కేసీఆరే రావాలి.

–మహ్మద్ ఇర్ఫాన్, రైతు, కల్లూరు

24 గంటలు కరెంట్ వల్లే మా పంటలు పండాయి

సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో 24 గంటలు కరెంట్ వల్లే పంటలు మంచిగా పండాయి. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే ఇప్పుడున్న పైపులైన్లు ఆగుతాయా. ఎక్కడికక్కడ పగిలిపోతాయి. మా బోరు దగ్గర నీళ్ల పారడానికి రెండున్నర ఇంచుల పైపులైన్ ఏసుకున్నాం. ఉన్న మోటరును తీసేసి పడేయాలి,. లక్షలు పెట్టి కొత్తగా 10 హెచ్‌పీ మోటర్లు కొనాలి. పైప్‌లైన్ కూడా తీసేయాలి. ఇవన్నీ మాలాంటి పేద రైతులకు అసాధ్యం. కాంగ్రెస్ మాట లింటే వ్యవసాయం వదిలేయాల్సిన పరిస్థితి వస్తుంది.

– బండి చిన్ననర్సింహా, తాళ్లపెంట, పెనుబల్లి మండలం

కరెంట్ కష్టాలు తీర్చిన నేత కేసీఆర్

రాష్ట్రంలో కరెంట్ కష్టాలు తీర్చిన నేత కేసీఆర్‌కు తెలంగాణ రైతులు రుణపడి ఉన్నారు. రైతు సంక్షేమం కోసం 24 గంటలు ఉచిత విద్యుత్ అందించి వ్యవసాయాన్ని పండుగలా మార్చారు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ ఎప్పుడు ఉంటుందో పోతుందే తెలియని పరిస్థితి నుంచి పట్టపగలే పంట చేనుకు నీళ్ల పెట్టుకొని వచ్చి రాత్రి కంటి నిండా నిద్రపోయేలా చేశారు. కేసీఆర్ రుణం తీర్చుకోవాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలి.

– యన్నం శ్రీనివాసరెడ్డి, రామానుజవరం, తల్లాడ మండలం